## వైసిపి నేత అంబటి రాంబాబు బూతులే ఆయుధమా



కొడవలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 1.
వైసీపీ నేత అంబటి రాంబాబు సీఎం నారా చంద్రబాబు నాయుడు పై చేసిన అశ్లీల వ్యాఖ్యలు నీచ రాజకీయానికి పరాకాష్ట.మంత్రి పదవి పోయిందిడప్రతిపక్ష హోదా కూడా లేదుడఇప్పుడు రాజకీయ అస్తిత్వం కోసం బూతులే ఆయుధమా? తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన నాయకుడిపై రోత మాటలు సమాజానికి విషం.ఇప్పటికైనా వైసీపీ నేతలు నోళ్లు అదుపులో పెట్టుకోవాలిడలేకపోతే పరిణామాలు తీవ్రంగా


# పెన్ పవర్
## రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।


# దాడులకు తెగబడి భయపెట్టాలని చూస్తే....
# పార్టీ జెండాను వీడుతామా....!

**నిన్న అంబటిఇంటిపై....నేడు మా ఇంటి పై టిడిపి గుండాలు దాడులు.- మాజీ మంత్రి జోగి రమేష్.**



తిరుపతి,పెన్ పవర్,ఫిబ్రవరి 1.
రాష్ట్రంలో ఉన్న వైసిపి నాయకులపై దాడి చేసి భయభ్రాంతులకు చేసి భయపెట్టాలనుకుంటే వైఎస్ఆర్సిపి జెండాలను వీడుతామా...? అంటూ ఎద్దేవా చేశారు వై యస్ ఆర్ సి పి మాజీ మంత్రి జోగి రమేష్. నకిలీ మద్యం కేసులో తంబళ్లపల్లి కోర్టుకు సోమవారం హాజరయ్యేందుకు వెళుతూ ఆదివారం తుమ్మలగుంట నివాసముంటున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... శనివారం అంబటి రాంబాబు ఇంటిపై టిడిపి దాడులు చేసిందని, ఆదివారం తన ఇంటి పై ఇంటిలో టిడిపి గుండాలు దాడులు చేయడం దారుణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల సమక్షంలోనే దాడులు జరుగుతున్న అడ్డుకునేది పోయి ప్రేక్షక పాత్రను పోషిస్తూ చోద్యం చూస్తున్నారు పోలీసులు.రాష్ట్రంలో విధ్వంసకాండ కొనసాగుతుందని, ఇలాంటి దాడుల దహన కాండలు గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. మా కుటుంబ సభ్యులు ఇంటిలోనే ఉండగా ఇలాంటి దాడులకు దిగి హత్య చేయాలనుకుంటుందా ప్రభుత్వం అని ప్రశ్నించారు. ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకొని పోతే మాపై దాడులు దాడులకు దిగడం సిగ్గుచేటు అన్నారు. మా ఇంటి కి లోకేష్ ఇల్లు ఎంత దూరమో.... లోకేష్ ఇల్లు అంతే దూరం అని ఎద్దేవా చేశారు. ఈరోజు అధికారంలో ఉన్నాం అనుకొని కొడతాం,చంపుతాం, దాడులు దిగుతాం, అంటే ప్రజా స్వామ్యంలో మిమ్మల్ని క్షమించరు. అధికారం చేపట్టిన ఇప్పటికే మీరు హద్దు మీరి రాక్షసానందం పొందుతున్నారు. ఎల్లకాలం మీరు కొనసాగరని ఇప్పటికే ప్రభుత్వంపై ప్రజల వ్యతిరేకత కనిపిస్తుందన్నారు. ఇలాగే దాడులకు ప్రయత్నిస్తే ఉపేక్షించేది లేదన్నారు. మైండ్ పోయిందా అని అంటే పెద్ద బూతు మాట..? ఒక బలహీన వర్గానికి చెందిన జోగి రమేష్ కుటుంబం జోలికి వచ్చి పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే పిచ్చి కుక్కను కొట్టినట్టు కొట్టిస్తా ప్రజా క్షేత్రంలో ప్రజలతోనే కొట్టించే పరిస్థితి వస్తుందన్నారు.లోకేష్ నీ పిల్ల చేష్టలు మానుకో..! ఇప్పటికే వైసీపీ నాయకులను తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించారు. ప్రజలతో మమేకం అవుతాం వైసీపీ జెండాను రెపరెపలాడిస్తాం.

**చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి...**

ప్రజలే ప్రశ్నించే రోజులు తొందరలోనే ఉంది, ఎన్ని లక్షల ఇండ్లు తగలబెడతారో చూద్దాం . మీకు ఓటు వేసిన పాపానికి వారి ఇండ్లను తగలబెడతారా అప్పుడేనా మీకు సంతృప్తి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. పరిపాలించడం చేతకాకే దాడులతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంది. ప్రభుత్వమే పోలీసులచే దగ్గరుండి దాడులు చేస్తుందన్నారు. ఏపీ గదుల్లో ఆదేశాలిచ్చిన అధికారులు తప్పించుకోలేరు, ప్రజలు రేపు మా మాట వినే పరిస్థితి ఉంటుందా...! గాయపడిన హృదయం ఎవరి మాట వినరు, మా పార్టీ నాయకులకు నచ్చజెప్పలేనంత స్థితికి తీసుకొస్తున్నారు. పోరాట యోధులతో పురుడు పోసుకున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. పోలీసుల పర్యవేక్షణలోనే దాడులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సి పి మాజీ మంత్రి నారాయణస్వామి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబును దూషించిన అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం

**-ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ**

**- అంబటి రాంబాబును కఠినంగా శిక్షించాలి-ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**






నాయుడుపేట, పెన్ పవర్,ఫిబ్రవరి 1
గత నలభై ఏళ్లుగా నిస్వార్ధంగా ప్రజాసేవ చేస్తూ,స్వర్ణాంధ అభివృద్ధికి బాటలు వేస్తూ, అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ,ప్రజల మన్ననలను అందుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసి దుర్భాషలాడిన వైసీపీ నేత అంబటి రాంబాబు పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ నిలవల విజయ శ్రీ అన్నారు.అంబటి రాంబాబు వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం నాయుడుపేట పట్టణంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని పోలేరమ్మ గుడి వద్ద నుండి పోలీస్ స్టేషన్,దర్గా రోడ్డు మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి,మానవహారం ఏర్పాటు చేశారు.అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేతలు అంబటి రాంబాబు దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి దహనం చేశారు.ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట ఏం సి చైర్మన్, సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్,మున్సిపల్ వైస్ చైర్మన్,నాయుడుపేట పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ మాట్లాడారు.వైసీపీ నేతలు నిత్యం అశ్లీల,అసభ్య పదజాలంతో మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ అల్లర్లు,గొడవలు సృష్టిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను దుర్భాషలాడిన రాంబాబును పోలీసులు కఠినంగా శిక్షించాలని అన్నారు.తిరుమల పవిత్ర ప్రసాదం లడ్డు తయారీలో నెయ్యి కల్తీ జరిగిందన్న విషయాన్ని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని అన్నారు.తిరుమల లడ్డు కల్తీ నెయ్యి విషయం పక్కదారి పట్టించేందుకు వైసీపీ నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని,ఆ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై దుర్భాషలకు దిగారని తెలియజేశారు.రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో వైసీపీకి గట్టిగా బుద్ధి చెప్పినప్పటికీ వారిలో మార్పు రావడం లేదన్నారు.రానున్న ఎన్నికల్లో వైసిపి తుడిచిపెట్టుకుపోతుందని తెలియజేశారు. తెలుగు ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ సీఎం చంద్రబాబు నాయుడు ను దూషించిన అంబటి రాంబాబు పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ,నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్, సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి,పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు పార్థసారథి,కట్టా వెంకట రమణారెడ్డి,నెలవల రాజేష్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అత్తికాయల సుబ్రహ్మణ్యం,పెళ్లకూరు గోపాలకృష్ణ,పసల గంగా ప్రసాద్, పేరంశెట్టి శ్రీరామ్ ప్రసాద్, విజయకుమార్ నాయుడు,కరీంబాయి చెంచయ్య, అవధానం సుధీర్,గూడూరు సుధీర్ రెడ్డి,మైలారి రాజశేఖర్,నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,జివిఆర్ నాయుడు,పొట్లపూడి రాజేష్,జువ్వలపాటి మస్తాన్,వినుకొండ ధనుంజయ,గోను బాబు,నిత్య కృష్ణారెడ్డి,కాపులూరు చక్రపాణి, బల్లి ముత్యాలయ్య,పలుకూరు ముత్యాలయ్య,చేవూరు చెంగయ్య,జనసేన పార్టీ నాయకులు అట్ల కృష్ణారావు,తెలుగు మహిళా నాయకులు చెందేటి సుజాత,సంపూర్ణమ్మ తుపాకుల కన్నమ్మ,చిట్టేటి రేవతి,హైమావతి,పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## అక్కుర్తిలో పాండురంగస్వామి 58వ అగ్నిగుండం మహోత్సవం అంగరంగ వైభవం



శ్రీకాళహస్తి రూరల్ , పెన్ పవర్ ,ఫిబ్రవరి 01 :
తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామంలో పాండురంగస్వామి 58వ అగ్నిగుండం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తిసముద్రంలో మునిగి అగ్నిగుండ కార్యక్రమాన్ని శ్రద్ధాభక్తులతో ప్రారంభించారు.ప్రతి కొత్త సంవత్సరంలో తొలి పౌర్ణమి రోజున అగ్నిగుండం మహోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ మహోత్సవంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు, భజన బృందాలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉమ్మడి నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన మేకపాటి శాంతి కుమారి





నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 1.ఉమ్మడి నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన మేకపాటి శాంతి కుమారి నెల్లూరు లోని పిచ్చిరెడ్డి కళ్యాణమండపం లో ఈరోజు జరిగిన కార్యక్రమంలో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రులు ఎం ఎం డి పరూక్ ఆనం రామనారాయణరెడ్డి ,సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిగారు,నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు బీద రవిచంద్రగారు తిరుపతి పార్లమెంట్ అధ్యక్షరాలు పనబాక లక్ష్మి,కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణా రెడ్డి,ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటేశ్వర రావు ,మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్ర శేఖర్ రెడ్డి ,ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మరియు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు,మాజీ శాసనసభ్యుల తెలుగుదేశం,బిజెపి,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## టైలర్స్ డేను విజయవంతం చేయాలి

**- శ్రీకాళహస్తి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు**



శ్రీకాళహస్తి ,పెన్ పవర్, ఫిబ్రవరి, 01 :
శ్రీకాళహస్తి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి. అమర్‌నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు తొట్టంబేడు బాలయ్య మాట్లాడుతూ, ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న టైలర్స్ డే కార్యక్రమంపై సభ్యుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు.రానున్న టైలర్స్ డే కార్యక్రమానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా టైలర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా వినతిపత్రం సమర్పించాలని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వం ద్వారా అందే లేబర్ గుర్తింపు కార్డులు, ఆరోగ్య పథకాల కింద అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న టైలర్స్‌కు మరింత సహాయం అందేలా అసోసియేషన్ ముందుండి కృషి చేయాలని తెలిపారు.ఈ లక్ష్యాలను సాధించేందుకు ప్రతి టైలర్ సభ్యుడు టైలర్స్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జి.వి. అమర్‌నాథ్, అధ్యక్షులు తొట్టంబేడు బాలయ్య, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, మాజీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, సీనియర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతో ఊరి బడిని కాపాడుకుందాం

## - వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన యుటిఎఫ్ నేతలు




చిత్తూరు,పెన్ పవర్, ఫిబ్రవరి 01,
ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పిద్దాము- అందరి భాగస్వామ్యం తో ఊరి బడిని కాపాడుకుందాం అంటూ రూపొందించిన వాల్ పోస్టర్లను యుటిఎఫ్ నేతలు ఆవిష్కరించారు ఈ మేరకు ఆదివారం చిత్తూరులోని యుటిఎఫ్ (ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) జిల్లా భవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేతలు ఆ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి రమణ మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో దూసుకుపోతున్న ప్రైవేటు బడుల నుంచి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందన్నారు.ప్రభుత్వ బడులలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ఇతర సదుపాయాల గురించి గ్రామస్థాయి నుంచి మండల,పట్టణ స్థాయి వరకు వీధివీధి తిరిగి ప్రజలను చైతన్యపరిచి వారి పిల్లలను చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.వి.రమణ, జిల్లాఅధ్యక్షులు రెడ్డప్ప నాయుడు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. మణిగండన్,జిల్లా గౌరవ అధ్యక్షులు కె.సదాశివరెడ్డి,సహా అధ్యక్షులు ఎస్.రహనా బేగం,డి.ఏకాంబరం, రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్పీ బాషా, జిల్లా కార్యదర్శులు గాలి సురేష్,బి.ఈశ్వర మహేంద్ర,ఎం.పార్థసారథి,పంటపల్లి సురేష్, వంశికృష్ణ,పిసీ.బాబు,ఎం.శ్రీనివాసులు, ఎన్.శశికుమార్,ఆడిట్ కన్వీనర్ సి.వెంకటేశులు, ఆడిట్ కమిటీ సభ్యులు జయరాజ్, రవీంద్రబాబు, శ్రీనివాసులు,సబ్ కమిటీ కన్వీనర్లు మంజుల వాణి,మురలీకృష్ణ సుధాకర్,బి.వి.రమణ, శ్రీనివాసులు మరియు సీనియర్ నాయకులు పిఆర్ మునిరత్నం,మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆశీస్సులతో షేక్ ఖాదర్ బీకి జిల్లా స్థాయి బాధ్యత

శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,ఫిబ్రవరి ,01 :
శ్రీకాళహస్తి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆశీస్సులతో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన తిరుపతి జిల్లా దివ్యాంగుల విభాగం జనరల్ సెక్రటరీగా 16వ వార్డు కుమారస్వామి తిప్ప ఇమామ్ వీధికి చెందిన షేక్ ఖాదర్ బీ నియమితులయ్యారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి షేక్ ఖాదర్ బీని ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం షేక్ ఖాదర్ బీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాజీ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులుకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, అలాగే దివ్యాంగుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ షేక్ సిరాజ్ భాష, వైసీపీ మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షుడు హరాన్ ఫరీద్, షేక్ సాగిర్ బీ, సయ్యద్ ఆరిఫ్ పుల్లా, బావాజీ, ఫిరోజ్ ఎం.డి, షేక్ సాదిక్ భాష, గఫూర్, జి. హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 1
కావలి ప్రభుత్వ రైల్వే స్టేషన్ పరిధిలోని ఉదయగిరి బ్రిడ్జి సమీపంలో రైలు కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. కావలి రైల్వే ఎస్పై కే వెంకట్రావు తెలిపిన వివరాలు.. జలదంకి మండలం అన్నవరం గ్రామానికి చెందిన కలిచేటి మాధవ ( 52 ) సికింద్రాబాద్ నుండి తిరుపతి వెళ్ళు వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కావలి జి ఆర్ పి ఎస్ ఐ వెంకటరావు తెలిపారు.

# కార్మిక హక్కుల హరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మె ట్రేడ్ యూనియన్ల హెచ్చరిక

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ , ఫిబ్రవరి 1 :



సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఐ ఎఫ్ టి యు ,కార్యాలయంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లకు పరిమితం చేయడం ద్వారా కార్మిక హక్కులను హరిస్తోందని విమర్శించారు. దీంతో యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కు, కనీస వేతనం, ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త కార్మిక సమ్మెలో అందరూ ఐక్యంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూసీ నేతలు పాల్గొన్నారు

## భవిత పాఠశాల విద్యార్థులకు దాతలచే ఉపకరణాలు అందజేత

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 01,
పట్టణంలోని బొమ్మిరెడ్డి రోడ్డులోని భవిత పాఠశాల విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను పట్టణానికి చెందిన నాగమణి చారిటబుల్ ట్రస్ట్ శ్రీపురం సీతారామయ్య చేతుల మీదుగా అందించారు.అలాగే పలువురు దాతలచే పాఠశాలలోని బుద్ధిమాంద్యం కలిగిన పిల్లలకు ఫిజియోథెరపీ చేయించిన అనంతరం ఆదివారం వైద్యుల ద్వారా ప్రత్యేక వైద్యపరీక్షలు చేయించారు.ఇందులో బెంగుళూరుకు చెందిన జాయినింగ్ డాట్స్



ధనుంజయ్,రామకృష్ణ,శివ,తులసీనాథం నాయుడు ఉన్నారు.ఈ కార్యక్రమంలో భవిత పాఠశాల ప్రిన్సిపాల్ మంగేసరి మరియు ఎంఈఓ2 బాలసుందరం తదితరులు పాల్గొన్నారు.

# వేతన జీవులకు ఊరటనివ్వని కేంద్రబడ్జెట్

## - వైకాపా విద్యా విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్ఎసీఆర్




పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 01.
పార్లమెంటులో ఆదివారం ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ నిరాశ పరచిందని చిత్తూరు జిల్లా వైకాపా విద్యా విభాగం అధ్యక్షులు ఎన్.సోమచంద్రారెడ్డి అన్నారు.ఆదాయపు పన్ను స్లాబులలో ఎటువంటి మార్పు చేయలేదన్నారు.గత ఏడాది ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో రూ.12,75,000 ఆదాయం వరకూ పన్ను చెల్లించవలసిన అవసరం లేదన్నారు. అయితే రూ. 12,75,000 ఆదాయం వుంటే అటువంటి వారిపై రూపాయలు నాలుగు లక్షలు నుంచి పన్ను చెల్లించడంతో వారు రూ.60,000 వరకు పన్ను చెల్లించాల్సి వస్తుందన్నారు.ఇది లోపభూయిష్టమని, మార్పు చేయాలని సూచించినా ప్రయోజనం లేదన్నారు. ఇది వేతన జీవులను పూర్తిగా నిరాశ పరచిందన్నారు.పై పెచ్చు కొత్త ఆదాయ చట్టం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అమలులోకి వస్తుందంటున్నారు. అయితే కొత్త చట్టం విధివిధానాలు ప్రకటించలేదన్నారు. బడ్జెట్లో రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్రం మొండిచేయి చూపించిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు గత బడ్జెట్ లో రూ.5936 కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్ లో కేవలం రూ.3320 కోట్లు కేటాయించిందన్నారు. పోలవరం ప్రాజెక్టులో నీటి నిల్వ కూడా 41.15 మీటర్లకే పరిమితం చేసినట్లు మరోసారి బడ్జెట్లో ప్రకటించారని వీటి అన్నింటిపై మరోసారి పునఃపరిశీలన చేసి బడ్జెట్ అంచనాలలో మార్పులు చేర్పులు చేసి కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యా రంగానికి కూడా నిధులు పెంచాలన్నారు.

# భారత దేశప్రజల మేలుకోరే బడ్జెట్



పలమనేరు,పెన్ పవర్,ఫిబ్రవరి 01,
లోకసభలో ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ గారు 2026-27 గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ భారతదేశ ప్రజలందరికీ మేలు జరిగేవిధంగా మరియు అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్ గా ఉందని నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు కొంగాటం విజయ్ అన్నారు. ఈమేరకు బడ్జెట్ ప్రసంగాన్ని వి.కోటలో బిజెపి నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి వీక్షించడం జరిగిందని ఆయన తెలిపారు.దేశంలోని కులమతాలకు అతీతంగా ప్రతి పౌరునికీ,అన్నిరకాల ఉపయోగపడే విధంగా దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశ మహిళా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో 9వ సారి బడ్జెట్ను ప్రవేశపెట్టడం కూడా ఒక రికార్డు అని ఆయన కొనియాడారు.



## మాఘ పౌర్ణమి సందర్భంగా శ్రీ కాళికా పరాశక్తి అమ్మవారికి విశేష పూజలు ఆలయ నిర్మాణానికి సహకరిస్తానన్న ఎస్సీవీ నాయుడు

శ్రీకాళహస్తి, పెన్ పవర్, ఫిబ్రవరి, 01 :


శ్రీకాళహస్తి రాజీవ్ నగర్ టైలర్స్ కాలనీ సమీపంలో వెలసిన శ్రీ కాళికా పరాశక్తి అమ్మవారికి మాఘ పౌర్ణమి పురస్కరించుకొని విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ సంఖ్యాశాస్త్ర జ్యోతిష్యులు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు జరిగాయి.
ఈ కార్యక్రమాలకు మాజీ శాసనసభ్యులు ఎస్సీవీ నాయుడు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు ఎస్సీవీ నాయుడును సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని ఎస్సీవీ నాయుడు హామీ ఇచ్చారు.శక్తి స్వరూపిణి శ్రీ కాళికా పరాశక్తి అమ్మవారిని భక్తితో దర్శించి సాంప్రదాయ పద్ధతిలో మొక్కులు చెల్లిస్తే కీళ్ల నొప్పులు వంటి అనారోగ్య సమస్యలు నయమవుతున్నాయని స్థానిక భక్తులు తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న భక్తులు అమ్మవారిపై విశ్వాసంతో దర్శనం చేసుకుంటున్నారు.ఈ పూజాది కార్యక్రమాలకు స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు, జోగి రమేష్ వ్యాఖ్యలు అనుచితం -ఎం. సుబ్బయ్య హెచ్చరిక

శ్రీకాళహస్తి , పెన్ పవర్ , ఫిబ్రవరి, 01 :


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
అంబటి రాంబాబు, జోగి రమేష్‌లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్‌లపై చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా అనుచితమని ఆయన మండిపడ్డారు.చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు రాజకీయ జీవితాలు విలువలు, సంస్కృతి, ప్రజాసేవతో నిండి ఉన్నవని, వ్యక్తిగత దూషణలకు దిగడం రాజకీయ పరిపక్వతకు నిదర్శనం కాదని స్పష్టం చేశారు.ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం, అవమానకర పదజాలం వాడటం ప్రజాస్వామ్యానికి హానికరమని పేర్కొన్నారు.గత కొన్ని రోజులుగా అంబటి రాంబాబు, జోగి రమేష్‌లు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని, ఇకపై అలాంటి వ్యాఖ్యలు కొనసాగితే ప్రజలు తగిన రీతిలో స్పందిస్తారని హెచ్చరించారు.ప్రతిపక్ష నేతలపై విమర్శలు విధానాలపైనే ఉండాలి తప్ప వ్యక్తిగత దూషణలు సరికాదని సుబ్బయ్య అన్నారు.తక్షణమే నోరు అదుపులో పెట్టుకుని బాధ్యతాయుతంగా మాట్లాడాలని ఆయన సూచించారు.

# హీరో షోరూమ్ ప్రొప్రైటర్ కార్వేటి ప్రసాద్ రెడ్డి గుండెపోటుతో కన్నుమూత

శ్రీకాళహస్తి ,పెన్ పవర్, ఫిబ్రవరి ,01 :


శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, హీరో షోరూమ్ ప్రొప్రైటర్ కార్వేటి ప్రసాద్ రెడ్డి (58) ఆదివారం వేకువజామున గుండెపోటుతో కన్నుమూశారు. శ్రీరామనగర్ కాలనీలో నివాసముంటున్న ఆయనకు ఒక్కసారిగా తీవ్ర గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచారు. ప్రసాద్ రెడ్డి కేవలం వ్యాపారవేత్తగానే కాకుండా, ఉన్నత వ్యక్తిత్వం కలిగిన మనిషిగా స్థానికుల మన్ననలు పొందారు. సహనశీలిగా, మృదుస్వభావిగా, అజాత శత్రువుగా ఆయనకు పట్టణంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన కుటుంబానికి శ్రీకాళహస్తిలో ఎంతో గౌరవప్రదమైన పేరు ఉంది. ప్రసాద్ రెడ్డికి భార్య కె. సుకన్య, కుమార్తె లేఖ సుప్రజ, కుమారుడు సుజిత్ శంకర్ రెడ్డి ఉన్నారు. ఆయన ఆకస్మిక మరణ వార్త తెలియగానే శ్రీకాళహస్తిలో విషాదఛాయలు అలముకున్నాయి. రాజకీయ, వ్యాపార, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు ఆయన నివాసానికి చేరుకుని భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రసాద్ రెడ్డి అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం బంధుమిత్రులు, అభిమానుల అశ్రునయనాల మధ్య ముగిశాయి

## నూతన కల్యాణ మండపం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



పలమనేరు,పెన్ పవర్,ఫిబ్రవరి 01,
పట్టణంలోని బొమ్మిదొడ్డి రోడ్డులో నిర్మింపబడిన నూతన కళ్యాణ మండప ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పలువురు టీడీపీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కల్యాణ మండపం నిర్వాహకులు గాలి సుబ్రహ్మణ్యం నాయుడు మరియు గాలి రామచంద్ర నాయుడు కుటుంబీకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలమనేరు పట్టణ మరియు మండల టిడిపి నాయకులు ఉన్నారు.

# బ్యానర్లు చింపడం ఓ మగతనమేనా?

## - పోలీసులకు ఫిర్యాదు చేసిన తెలుగు తమ్ముళ్లు - అంబటి వ్యాఖ్యలను ఖండించి, హెచ్చరించిన నేతలు





పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 01,
బ్యానర్లు చింపడం ఓ మగతనమేనా? అంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు వైకాపా నేతలను ప్రశ్నించారు. కల్తీనెయ్యి వ్యవహారంలో రెండు రోజుల క్రితం పలమనేరులో జరిగిన నిరసన ర్యాలీ సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన బ్యానర్ను చింపిన వారిని గుర్తించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని పలమనేరు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.అదేవిధంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు చంద్రబాబు నాయుడుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు ఆర్వి బాలాజీ,సుబ్రహ్మణ్యం గౌడు,మదన్ మోహన్, నాగరాజు తదితరులు వైకాపా నేతల తీరును ఎండగట్టారు.టీటీడీ లడ్డు వ్యవహారంలో కల్తీ జరిగిందని స్పష్టమవుతున్నప్పటికీ తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి వైకాపా నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.తమ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ తెలియజేసి జరిగిన తప్పును సరిదిద్దుకోవాలని హితవు పలికినా దౌర్జన్యంగా తమ బ్యానర్ను చించేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తాము ఏర్పాటు చేసుకున్న బ్యానర్ కు పక్కనే వారి అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ మరో బ్యానర్ను ఏర్పాటు చేసుకుని ఉండాలే గానీ మా బ్యానర్ ను చించడం కయ్యానికి కాలు దువ్వినట్టుగా ఉందని,ఇది మంచి పద్ధతి కాదన్నారు. మరోవైపు అంబటి రాంబాబు ఆంబోతు రాంబాబు లాగా ప్రవర్తించి తమ నేతను దూషించారని దీన్ని ప్రజలు గుర్తిస్తున్నారని దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హితవు పలికారు. ఏదేమైనా తమ సహనాన్ని చేతగానితనంగా తీసుకోవద్దని,ఇవి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని నాయకులు హెచ్చరించారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో నాయకులు ఖాజా, కృష్ణమూర్తి గౌడు, బిఆర్సి కుమార్, సుధాకర్,మంజునాథ్, శీను,సుబ్బు,సురేష్, మనోహర్,బాలాజీ లతోపాటు జిల్లా ఉపాధ్యక్షురాలు పర్వీన్ తదితరులున్నారు.

# ప్రసన్న కుమార్ రెడ్డికి మతి భ్రమించింది

## - కోవూరు టిడిపి నేతల స్ట్రాంగ్ ఎటాక్

కోవూరు పెన్ పవర్ ఫిబ్రవరి 1.
కోవూరు నియోజకవర్గంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రసన్న విమర్శలకు పాల్పడుతున్నారని కోవూరు టిడిపి నేతలు ఆరోపించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తమ పలుకుబడి ఉపయోగించి కోట్లాది రూపాయల సిఎస్ఆర్ నిధులతో విద్యా, వైద్య రంగాలలో చేస్తున్న అభివృద్ధి ప్రసన్న కుమార్ రెడ్డికి కనపడడం లేదా అని ప్రశ్నించారు. సొంత నిధులు వెచ్చించి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని విమర్శలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డికి కోవూరు నియోజకవర్గ టిడిపి నేతలు హెచ్చరించారు.
గత వైసిపి పాలనలో జరిగిన అరాచకాల, వైయస్ వివేకానంద రెడ్డి హత్య, లక్ష కోట్ల లిక్కర్ స్కాంలతో పాటు తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్ర లడ్డు ప్రసాదు తయారీని కల్తీ నెయ్యితో అపవిత్రం



చేసి హైందవ సమాజ మనోభావాలు దెబ్బతీసిన సంఘటనలపై ధ్వజమెత్తారు. వైసీపీ నేత అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ... ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం కనీస ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా ఛీ కొట్టిన వైసీపీ నేతలకు బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. ఈ సమావేశంలో కోవూరు నియోజకవర్గ టిడిపి నాయకులు నాప వెంకటేశ్వర నాయుడు, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, ఇంత మల్లారెడ్డి, ఎంవి శేషయ్య, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, పిఎల్ రావు, బత్తల హరికృష్ణ, గుత్తా శ్రీనివాసరావు, సురేష్ రెడ్డి, కరకట్ట మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో మహా మృత్యుంజయ యాగం..

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి**

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 1
శ్రీ విజయ దుర్గ ఆస్థానపీఠంలో శ్రీ పత్రి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆధ్వర్యంలో కావలి రూరల్ మండలం రాజువారి చింతలపాలెం గ్రామంలో దైవ సన్నిధిలో మాఘ పౌర్ణమి సందర్భంగా మహా మృత్యుంజయ యాగం భక్తుల మధ్య ఆదివారం ఘనంగా జరిగింది. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఈ పవిత్ర యాగ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిహాజరయ్యారు. కార్యక్రమ స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే కు శ్రీ విజయ దుర్గ ఆస్థాన పీఠం వ్యవస్థాపకులు శ్రీ పత్రి బ్రహ్మయ్య స్వామి,ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి దర్శనం అనంతరం ఎమ్మెల్యే కావలి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని దేవిని ప్రార్థించారు. తదుపరి మహా మృత్యుంజయ యాగంలో పాల్గొని హోమ కుండంలో ఆహుతులు సమర్పిస్తూ



పూజా కార్యక్రమాల్లో భాగమయ్యారు. వేద మంత్రోచ్చారణలు, శివ నామస్మరణలతో యాగశాల ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ,"ప్రజల శ్రేయస్సు కోసం ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయం అన్నారు. సమాజంలో శాంతి, ఆరోగ్యం,ఐక్యత కోసం మహా మృత్యుంజయ యాగం వంటి కార్యక్రమాలు ఎంతో అవసరం" అని పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం సేవాభావంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ పత్రి బ్రహ్మయ్య స్వామిని



ఎమ్మెల్యే హృదయపూర్వకంగా అభినందించారు.మహా మృత్యుంజయ యాగం ప్రాముఖ్యతను వివరిస్తూ,ఇది శివుడి కృపను ప్రసాదించే అత్యంత శక్తివంతమైన యాగమని, మనుషులను రోగాలు, అపాయాలు, కష్టాల నుంచి రక్షించి ఆయుష్షు, శాంతి, సుఖసంతోషాలు ప్రసాదిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రజలందరూ ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించి మంచి విలువలతో జీవించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని యాగాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# జొన్నవాడ గ్రామంలో జనసేన కమిటీ సమావేశం






బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 1.
ఈరోజు జొన్నవాడ గ్రామంలో గ్రామ జనసేన కమిటీ సమావేశం, స్థానిక నాయుకులతో ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశం లో గ్రామంలో జనసేన బలోపేతం చేసెందుకు రాబోయే పార్టీ సభ్యత్వ కార్యక్రమం లో జొన్నవాడ లో గతంలో కంటే ఎక్కువగా సభ్యత్వాలు జరిగేలా చూడాలని అలాగే గ్రామం అభివృధి లో జనసేన పాత్ర ఉండాలని, పార్టీని ప్రజలకు మరింత చేరువయ్యేలా వుండాలని మండల అధ్యక్షులు మాధవ్ తెలిపారు, ఈ కార్యక్రమం లో స్థానిక జనసైనికులు మల్లి, శ్రీనివాసులు,జయరాం,ప్రసాద్, మండల జనసైనికులు సురేష్, అభి, సాయి, సురేంద్ర, బాబు, మనోజ్, సాయి పాల్గొన్నారు

# బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేసిన జలదంకి బీజేపీ నాయకులు



కావలి ఆర్సి ఇంచార్జ్ ఎన్ పవర్ ఫిబ్రవరి 1
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్2026పై అవగాహన కల్పించే ఉద్దేశంతో బీజేపీ జలదంకి మండల కార్యాలయంలో బడ్జెట్ సమీక్ష సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జలదంకి మండల బీజేపీ అధ్యక్షులు ముడి కిషోర్ రెడ్డికార్యకర్తలు విశేషంగా హాజరయ్యేలా ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూకేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా 9వ సారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం దేశ చరిత్రలో అరుదైన ఘట్టమని,ఇది ఆమెకు ఉన్న ఆర్థిక పరిజ్ఞానం, ధైర్యం, క్రమశిక్షణకు నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి వడ్డే శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ,బడ్జెట్2026 దేశ అభివృద్ధితో పాటు సాధారణ ప్రజలు, రైతులు, యువత, మధ్యతరగతి వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రూపొందించబడిందని పేర్కొన్నారు.ఈ బడ్జెట్ ద్వారా పన్ను భారం తగ్గేలా చర్యలు తీసుకున్నారని,ఆరోగ్య రంగంలో మందుల ఖర్చులు తగ్గే అవకాశం ఉందని,మౌలిక వసతులు, రోడ్ల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని వివరించారు.అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, దేశ ఆర్థిక స్థిరత్వం కోసం కట్టుబడి ఉందని,బడ్జెట్2026 అందుకు స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తుందని తెలిపారు.ఈ బడ్జెట్‌పైజలదంకి బీజేపీ పార్టీ సభ్యులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బందారు తిరుపతి రెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చల్లా హనుమ రెడ్డి,వంటేరు రాకేష్, మండల ఉపాధ్యక్షుడు మాధిన వెంకటరావుబాలకోటయ్య యాదవ్,యువ మోర్చా మండల అధ్యక్షులు అతిన చైతన్య యాదవ్,ప్రవీణ్ కుమార్,మహేష్తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు సహించం

## - జలదంకి సొసైటీ డైరెక్టర్ ముచ్చాల మధుసూదన్ రెడ్డి



కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 1
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని జలదంకి సొసైటీ డైరెక్టర్ ముచ్చాల మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. వైసీపీ నేత అంబటి రాంబాబు సీఎం చంద్రబాబు నాయుడుపై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పు పట్టారు.సీఎం చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేతలు అవాకులు-చవాకులు పేలితే తాము వారికి సినిమా చూపిస్తామని హెచ్చరించారు."రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రిపై వ్యక్తిగత దూషణలు చేయడం వైసీపీ నేతల అలవాటుగా మారిందన్నారు.సంస్కారం మరిచి సీఎం చంద్రబాబుపై అవాకులు చవాకులు పేలితే కూటమి శ్రేణులు వారికి తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.వైసీపీ నాయకులు ప్రజా సమస్యలను పక్కనపెట్టి, వ్యక్తిగత దూషణలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు.అభివృద్ధి, సంక్షేమం విషయాల్లో చర్చించాల్సిన వారు దిగజారిన వ్యాఖ్యలతో రాజకీయాలను కలుషితం చేస్తున్నారని ఆరోపించారు. పవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రంలో లడ్డూ ప్రసాదాల్లో కల్తీ నెయ్యి వాడి కోట్లు దోచుకున్న వైసీపీ నాయకులు తిరుమల ప్రతిష్టను దిగజార్చారని దుయ్యబట్టారు.వైసీపీ నేతల పాపాల పుట్ట పగిలే రోజులు దగ్గరపడ్డాయని తప్పు చేసిన వారందరూ త్వరలో అందుకు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైస్ జగన్ మోహనరెడ్డి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.వైసీపీ ఇలాంటి వ్యాఖ్యలు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా కూటమి శ్రేణులు ఆందోళనలు ఉద్ధృతం చేస్తాయన్నారు. సీఎం గౌరవాన్ని కాపాడేందుకు అవసరమైతే మరింత గట్టిగా స్పందిస్తామని తెలిపారు.

# నీచ కూతలు కూసిన అంబటిని శిక్షించాలి

## - అంబటి రాంబాబు రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

## - తెలుగుదేశం పార్టీ జలదంకి మండల కన్వీనర్ మునగాల తిరుమలరెడ్డి

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 1 ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని నీచ కూతలు కూసిన అంబటి రాంబాబును వెంటనే శిక్షించాలని, అతను రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ జలదంకి మండల కన్వీనర్ మునగాల తిరుమలరెడ్డి డిమాండ్ చేశారు.
ఆదివారం ఆయన జలదంకి లో విలేకరులతో మాట్లాడారు. రాజకీయాల్లో ఏ బాధ్యతల్లో పనిచేసినా, హుందాతనంతో వ్యవహరించాల్సి ఉండగా అంబటి రాంబాబు తెలుగుదేశం పార్టీ శ్రేణులను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం, కొందరిపై అసభ్యకరమైన మాటలు మాట్లాడుతూ ప్రజల దృష్టిలో విలువలు లేని వ్యక్తిగా మారాడని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వంలోని లోపాలను ఎత్తిచూపుతూ ప్రజల మన్ననలు పొందాల్సి ఉండగా అందుకు భిన్నంగా అంబటి నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడని, అతను కాళ్లు పట్టుకుని క్షమాపణలు చెప్పిన క్షమించేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. ముఖ్యమంత్రిపై అసహ్యకర పదజాలాన్ని వాడుతూ దూషించడంతో పార్టీలకు అతీతంగా అంబటి మాటలు, చేష్టలను ఖండిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులను దూషించే హక్కు అంబటికి ఎవరిచ్చారు అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కడుపు మండితే పరిస్థితి ఎలా ఉంటుందో అంబటి రాంబాబుకు తెలిసిందన్నారు. ఎదవ కూతలు, పిచ్చి మాటలు, మనిషి అనే వాళ్ళు మాట్లాడని భాష మాట్లాడే వారిని జగన్మోహన్ రెడ్డి నెత్తిన పెట్టుకుంటున్నాడని, సమాజం సిగ్గుపడేలా మాట్లాడుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో తెలపాలన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా



అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వైసిపి నాయకుడు అంబటి రాంబాబు దిష్టిబొమ్మలను రాష్ట్రవ్యాప్తంగా తగలబెడుతున్నారంటే అతనిపై ప్రజలు ఎంత ఆగ్రహంగా ఉన్నారో అర్థమవుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి కారు కూతలు కూసిన ఎవరికైనా ఇదే గతి పడుతుందన్నారు. ఇకపై తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులపై ఇలాగే ఎవరైనా నోరు జారితే సీఎం చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ బాబు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ల ఆదేశాలతో వారి తాట తీసేందుకు టిడిపి మండల కన్వీనర్ గా తను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అడుగుజాడల్లో నడుస్తూ జలదంకి మండలంలోని నాయకులు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

